క్లుప్తంగా

విద్యార్థి ప్రతిభకు సత్కారం


భీమవరంలో ప్రతిభను సత్కరిస్తున్న రిజర్వుడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రావు, తదితరులు

భీమవరం: విద్యలో రాణించినప్పుడు భవిష్యత్తు బంగారు బాట అవుతుందని భీమవరం రిజర్వుడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె వెంకట్రావు అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన భీమవరం విద్యార్థిని దేవబర్కిన ప్రతిభను గురువారం హెచ్‌డీఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో సన్మానించి హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ స్మార్ట్ స్టూడెంటు అవార్డునందచేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ అధ్యాపకుడు నడింపల్లి వెంకటసుబ్బరాజు విద్యార్థి ప్రతిభను దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపిక, రూ. ఐదు వేలు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేరుగు రాజేష్, పాట్టి బాబ్జి, విశ్రాంతి ఆధ్యాపకులు నడింపల్లి వెంకట సుబ్బరాజు, రిటైర్డ్ ఎంఈఓ దండు సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలి


ఉండిలో ఎన్నికల నిర్వహణపై అధికారులతో మాట్లాడుతున్న నిర్మలరాజ్

ఉండి: ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో పీవోలు, ఏపీవోల విధుల కీలకం అని.. వారంతా సజావుగా తమ బాధ్యతలు నిర్వహించాలని ఉండి, తణుకు, తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకుడు ఎల్ నిర్మల్‌రాజ్ అన్నారు. గురువారం ఉండి జడ్పీ హైస్కూల్‌లో పీవో, ఏపీవోలకు రెండవరోజు ఈవీఎంల మాక్‌పోల్, ధ్రువపత్రాలు రాసే విధానంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్‌రాజ్ మాట్లాడుతూ 12న మాక్‌పోలింగ్, 13న పోలింగ్ రోజు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు అత్యంత బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రిసైడింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలు, సిబ్బందిపైనా దృష్టి సారించాలని అన్నారు. మాక్‌పోలింగ్ అనంతరం క్లోజ్ రిజల్ట్ క్లియర్ తప్పనిసరిగా చేసిన తరువాతనే సాధారణ పోలింగ్ మొదలు పెట్టాలని అన్నారు. పోలింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయిస్తే వాటిని ఎలా పరిష్కరించాలో పీవో, ఏపీవోలకు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రిసైడింగ్ అధికారి లేదా రిటర్నింగ్ అధికారికి వెంటనే తెలియజేయాలన్నారు. పోటీలో ఉన్న వివిధ పార్టీల అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులకున్న సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని నిర్మల్‌రాజ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

శ్రీరామపురంలో చలివేంద్రం ప్రారంభం

భీమవరం: వేసవిలో దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో ఆవశ్యకమని ఎస్‌బీఐ మేనేజర్ కె గోపాల్ అన్నారు. గురువారం భీమవరం పట్టణం శ్రీరామపురంలోని స్టేట్‌బ్యాంక్ ఇండియా వద్ద వసుధ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు, మానవతా సంస్థ అధ్యక్షుడు వెంకటపతిరాజు, చెరుకువాడ రంగసాయి, నరహరశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో ముగిసిన పోస్టల్ బ్యాలెట్

ఉండి: ఉండి అసెంబ్లీ, నియోజకవర్గంలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగిసిందని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సీవీ ప్రవీణ్ ఆదిత్య గురువారం తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1657 ఓట్లు పోల్ కాగా వాటిలో 1453 ఓట్లు నియోజకవర్గానికి చెందినవి కాగా 204 ఓట్లు ఇతర జిల్లాలకు చెందినవని అన్నారు.గురువారం 34 ఓట్లు పోలైనట్లు తెలిపారు.

ఘనంగా తిరునక్షత్ర ఉత్సవాలు

నరసాపురం రూరల్: స్థానిక ఆదికేశవ ఎంబేరుమనార్ స్వామి వారి వర్ష తిరునక్షత్ర ఉత్సవాలు గత వారం రోజులుగా ఆద్యంతం కన్నుల వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 14 వరకూ జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామి వారిని వివిధ వాహనాల్లో ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తున్నారు. గురువారం ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం, సాయంత్రం తిరుమంజనం ఆలయాల్లో పలు ఉత్సవాలను సైతం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు కె.వెంకటాచార్యులు ఆలయ విశిష్టతను, ఆయా వాహనాల ప్రాధాన్యతను ఆళ్వార్‌ల విశిష్టతలను గురించి భక్తులకు వివరించారు.

జగన్ పాలనకు జై కొడదాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- వీరవాసరంలో ఎన్నికల ప్రచారం


వీరవాసరం మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: ప్రజలు బాగుండాలి, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందంజలో ఉన్న నిలిపిన జగనన్న ప్రభుత్వానికి జైజైలు పలుకుదామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వీరవాసరం మండలంలోని మత్స్యపురి, బొబ్బనపల్లి, మెంటేపూడి, బాలేపల్లి, దూసనపూడి, మత్స్యపురిపాలెం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇంటింటికీ ఉచితంగా కుళాయిలు ఇవ్వడానికి జలజీవన్ మిషన్ పథకంలో నిధులు మంజూరు చేసి చాలా వరకు పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థలను మెరుగుపరచామన్నారు. 2019 ఎన్నికల అనంతరం ప్రపంచ వ్యాప్తంగా కరోనా ప్రభావంతో రాష్ట్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిందన్నారు. అయినప్పటికీ సీఎం జగన్ ఎక్కడా వెనుకడు వేయకుండా నవరత్నాల పథకాల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారన్నారు. ప్రజలకు ఒకసారి మాట ఇస్తే దానికి కట్టుబడి పనిచేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి సీఎం జగన్ అని వివరించారు. ఎమ్మెల్యేగా తనకు, అలాగే ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలలను గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు కోటిపల్లి బాబు, గొలగాని సత్యనారాయణ, కడలి ధర్మారావు, మానుకొండ ప్రదీప్, గోడి షణ్ముఖరావు, గూడూరి ఓంకార్, కొల్లా ఓంకార్, కురెళ్ల త్రిమూర్తులు, యర్రంశెట్టి శ్రీనివాసరావు, నారాయణరావు, పోలిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు

ఉండి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు


యండగండిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఉండి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: చంద్రబాబు మాయ మాటలు నమ్మితే నట్టేట ముంచేస్తాడని, ప్రజలకు మంచి చేసిన జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఉండి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం పీవీఎల్ స్వగ్రామం యండగండిలో గ్రామ సర్పంచ్ గోగులమండ చిన కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీధివీధికి వెళ్లి ప్రతి ఒక్కరూ వారి రెండు ఓట్లను ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు,రెండవది ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన వారిని నట్టేట ముంచేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. తనను నమ్మి 14 ఏళ్ల అధికారం ఇచ్చిన ప్రజలను నిండాముంచారని అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్నారని తెలిపారు. అధికారంపై కాంక్షతోనే చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు ఇస్తున్నడే తప్ప నిజంగా ప్రజలకు మంచి చేయాలని కాదని అన్నారు. ఎందరో పెత్తందార్లు రాష్ట్రాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలని చూసినా జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షంగా నిలబడ్డారని గుర్తు చేశారు. పేదల పిల్లలు ఇంగ్లీషు మీడియం చదువులు చదవకూడదని చెబుతున్నారంటే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు ఎంత అహంకారమో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. ప్రజలిచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన ఎంపీ రఘురామకృష్ణంరాజు ఎన్నికలు వచ్చేసరికి నియోజకవర్గానికి వచ్చి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను మీకు అదిచేస్తాను, ఇది చేస్తాను అంటే ఎవరూ నమ్మేస్థితిలో లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ దత్తాల సుజాతరాణి, మంతెన రామరాజు, వేగేశ్న వేణు, ముదుండి రామరాజు, టమటమల గోపాలకృష్ణమూర్తి, వెలకపల్లి టోనీ, కన్నా శివన్నారాయణ, వెంపటాపు చిన్నా, గోనబోయిన నాగారెడ్డి, వర్ధనపు ప్రసంగి, జీ సుదర్‌కుమార్, జంగం ఇస్సాకు, జౌదుల రాజీవ్‌కుమార్, ఎనుగుపల్లి సుబ్బరాజు, బొడ్డు సూరమ్మ, జంగం మహాలక్ష్మీ, చికిలే బాలు, చికిలే చంటి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడండి


24 వార్డులో ప్రచారం చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సోదరుడు గ్రంధి చల్లరావు


18 వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న గ్రంధిశ్రీనివాస్ సతిమణి సత్యరాణి, తదితరులు

ప్రచారంలో పాల్గొన్న గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు

భీమవరం(ప్రకాశం చౌక్): ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించడంవల్ల భీమవరం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సోదరుడు గ్రంధి చల్లరావు ప్రజలను కోరారు. గురువారం భీమవరం పట్టణంలో 24 వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా చల్లరావు మాట్లాడుతూ వార్డులో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మంచి స్పందన ఉందన్నారు. ఏ వార్డుకు వెళ్లిన అభివృద్ధి చేసిన రోడ్లు కనిపిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ 58 నెలల కాలంలోనే పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గ్రంధి శ్రీనివాస్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొప్పుల సత్యనారాయణ, కొప్పుల రంగారావు, లక్కు త్రిమూర్తులు, రామయణం గోవిందు, శివబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే 18 వార్డులో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధిశ్రీనివాస్ సతమణి, కొడళ్లు, కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికి వెళ్లీ ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడె యుగేంధర్, గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు భూవిశ్రీ, ప్రత్యూష, సుధా, తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కూటమికి ఓటు వేస్తే ముస్లింలకు చంద్రగ్రహణమే

ఆకివీడు: కూటమికి ఓటు వేస్తే ముస్లింలకు చంద్ర గ్రహణమే పడుతుందని స్థానిక నగర పంచాయతీ ఆప్షన్ సభ్యులు ఎండీ. జక్కీ ఆరోపించారు. స్థానికంగా గురువారం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు అండగా నిలిచారని చెప్పారు. పేద ముస్లింలు జగన్ ప్రభుత్వంలో ఆర్థికంగా నిలబడగల్గుతున్నారన్నారు. ముస్లింలలోని అట్టడుగు ప్రజలు కూడా నేడు ఎంతో ఆనందంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలకు జగన్ ప్రభుత్వం రూ. 26 వేల కోట్లు ఖర్చుచేసిందన్నారు. ముస్లింల రిజర్వేషన్లు, ఎన్ఆర్సీ, సీఏఏ వంటి ఇతర పథకాల్ని అమలుజేస్తానని చెప్పిన జగన్‌కు ముస్లింలు అండగా నిలిచారని చెప్పారు. దివంగత నేత ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి, పేద ముస్లిం పిల్లల విద్యకు ఉపాధికి, ఉద్యోగాలకు ఎంతగానో తోడ్పడ్డారని, ముస్లింల ఎదుగుదల చంద్రబాబు కూటమికి గిట్టడంలేదని విమర్శించారు. ముస్లింలపై చంద్రబాబు కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని తెలిపారు.

అంజిబాబు పుట్టి ముంచనున్న కూటమిలో విభేదాలు

- వర్గాలుగా పనిచేస్తున్న జనసేన నాయకులు
- ఆధిపత్యం కోసం టీడీపీ ఆరాటం
- టీడీపీని తొక్కిపట్టే పనిలో జనసేన
- ఐదేళ్లు పార్టీలకు దూరంగా ఉన్న అంజిబాబు
- ఆర్థిక వ్యవహారాలన్నీ కుటుంబ సభ్యులు, బంధువులకే


వీరవాసరంలో జనసేన, టీడీపీ నాయకుల మధ్య కొట్లాట దృశ్యం(ఫైల్)

భీమవరం: భీమవరం నియోజకవర్గంలోని జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిలో గ్రూపు తగాదాలు జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు)కు తలనొప్పిగా పరిణమించాయి. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ చేతిలో జనసేన అధినేత పవన్‌కలాణ్య్ ఓటమి పాలవడంతో అప్పటి నుంచి జనసేన పార్టీ కార్యకలాపాలు పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు(చిన బాబు) కనుసన్నల్లోనే నడుస్తున్నాయి. ప్రస్తుత ఎన్నికల్లో కూడా పవన్‌కల్యాణ్ పోటీ చేస్తారని పార్టీ క్యాడర్ భావించింది. అయితే పవన్‌కల్యాణ్ ఓటమి భయంతో పిఠాపురం అసెంబ్లీ స్థానానికి పలాయనం చిత్తగించడమే గాక గత ఎన్నికల్లో భీమవరం టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన అంజిబాబుకు జనసేన టికెట్ ఇవ్వడంతో జనసేన శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. జనసేన క్యాడర్‌ను దారిలోనికి తెచ్చుకోడానికి అంజిబాబు అష్టకష్టాలు పడాల్సివచ్చింది. గత ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత నియోజకవర్గ ప్రజలకే గాకుండా టీడీపీ క్యాడర్‌కు ముఖం చాటేసిన అంజిబాబును అటు జనసేన, ఇటు టీడీపీ క్యాడర్ విశ్వసించడం లేదు. అలాగే గత ఎన్నికల్లో టీడీపీ ఎన్నికల తాయిలాల పంపిణీలో టీడీపీ నాయకులు చేతివాటం చూపించడంతో ఎన్నికల్లో టీడీపీ నాయకులను అంజిబాబు పూర్తిగా నమ్మడం లేదంటున్నారు. దీనిలో భాగంగానే ఎన్నికల వ్యవహారాలన్ని అంజిబాబు బంధువులు, కటుంబసభ్యులకు అప్పగించడంతో టీడీపీ క్యాడర్‌లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

జనసేన, టీడీపీకి పొసగడం లేదు..

భీమవరం నియోజకవర్గంలో జనసేన పార్టీకి సరైన నాయకులు, క్యాడర్ లేదనే చెప్పాలి. గ్రామాలు, పట్టణంలోని వార్డుల్లో పూర్తిగా పార్టీ కమిటీలు లేకపోవడం విశేషం. గత ఎన్నికల్లో పవన్‌కల్యాణ్‌పై సినిమా మోజుతోపాటు సామాజికవర్గం కలిసి రావడంతో ఆమాత్రం ఓట్లు అయినా వచ్చాయని టీడీపీ భావన. దీనితో ప్రస్తుత ఎన్నికలో అంజిబాబు టీడీపీనే పూర్తిగా అండగా ఉండాలని అన్ని తమ కనుసన్నల్లోనే జరగాలని భావిస్తుండగా మాపార్టీ అభ్యర్థి పోటీల్లో ఉండగా టీడీపీ పెత్తనం ఏమిటంటూ వారంతా మా వెనుకే నడవాలని జనసేన నాయకులు, కార్యకర్తలు మండిపోతున్నారు. గ్రామాల్లో, పట్టణంలోని వార్డుల్లోను జనసేన పార్టీకి ఉన్న కొద్దిపాటి జనంతోనే అన్ని చక్కబెడతామంటూ జనసేన క్యాడర్ అంజిబాబుకు నొక్కిచెబుతున్నారు. దీంతో టీడీపీని దూరం పెట్టలేక జనసేనలో ఉన్న కొద్దిపాటి జనంతో ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో తెలియక అంజిబాబు సతమతమవుతున్నారని చెబుతున్నారు. టీడీపీ, జనసేనలోని విబేధాల్లో భాగంగానే ఇటీవల వీరవాసరంలో జరిగిన జనసేన ఎన్నికల ప్రచారంలో టీడీపీకి చెందిన బీసీ నాయకుడిపై కొట్లాటకు దిగడంతో రెండు పార్టీల మధ్య వివాదం మరింత ముదిరి పాకాన పండింది. ఇప్పటికే జనసేనలో పార్టీ అధ్యక్షుడు చినబాబు, జనసేనకు చెందిన వీరవాసరం జెడ్పీటీసీ గుండా జయప్రకాష్‌నాయుడు మధ్య వివాదంతో పార్టీ రెండు ముక్కలుగా మారే పరిస్థితి ఏర్పడగా దీనికి తోడు టీడీపీ, జనసేన మధ్య ఆధిపత్య పోరు మరెన్ని వివాదాలకు దారితీస్తోందనని అంజిబాబు కలత చెందుతున్నట్లు చెబుతున్నారు. ఈ వివాదాల కారణంగా ఎవరిని నమ్మి బాధ్యతలు అప్పగించాలో తెలియక అంజిబాబు డబ్బు ఖర్చుకు సైతం వెనుకంజ వేస్తున్నారనే ప్రచారం జరగుతోంది. మొత్తం మీద జనసేన, టీడీపీ నాయకులు అంజిబాబు పుట్టిముంచుతారనే భయంతోనే కుటుంబ సభ్యులు, బంధువులు ఆర్థిక వ్యవహారాలు చక్కబెడుతున్నారని చెబుతున్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి


కుముదవల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూపతిరాజు వంశీకృష్ణంరాజు

పాలకోడేరు: గత ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓట్లేసి గెలిపించాలని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఓటర్లను కోరారు. గురువారం ఆయన పాలకోడేరు మండలంలోని కుముదవల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా పలు చోట్ల ఆయన ప్రజలతో మాట్లాడుతూ మీ పిల్లల్ని బడిలో చదివించేందుకు జగనన్న ఎంత ప్రొత్సాహం అందించారో మీకు తెలుసన్నారు. ఆసరా పథకం ద్వారా పించన్ పథకం ద్వారా, సున్నా వడ్డీ పథకం ద్వారా, చేయూత ద్వారా , మీ కుటుంబానికి ఎంత సాయం చేశారో మీకు అన్ని తెలుసన్నారు. గ్రామంలోనే సచివాలయం, రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసి పాలనను మన ముంగిటకే తీసుకువచ్చిన ఘనత మన జగనన్నకే దక్కుతుందన్నారు. ఇంత చేసిన మన ప్రభుత్వానికి మళ్లీ మనమే గెలిపించుకోవాలని కోరారు. అలాగే విస్సాకోడేరు, పాలకోడేరు, మోగల్లు, వేంద్ర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్యార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్ల ఛాంబర్ మండల అధ్యక్షుడు భూపతిరాజు వంశీకృష్ణంరాజు, అంగరాజు సత్తిబాబు, కొండేటి లాజరు సర్పంచ్‌లు బొల్లా శ్రీనివాస్, ఇంజేటి మరియమ్మ, కొత్తపల్లి కాశీవిశ్వనాథరాజు, దెందుకూరి వెంకటరాజు, తంగేల్ల శ్రీను, కలిగితి రత్నంరాజు, పోతురాజు ఏసేబు, గుమ్మళ్ల చంద్రపాలు, కందికట్ల ప్రకాశం, ముక్కు జాన్సన్, వాసా సుబ్రహ్మణ్యం, గురువెళ్లి శంకర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నసమారాధన


అన్నదాన పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): పట్టణంలోని హౌసింగ్ బోర్డులో పద్మావతి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం దేవస్థానం వద్ద అఖండ అన్నసమారాధన నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు నడుమ, స్వామి వారికి మహా నైవేద్యం చెల్లించి అనంతరం భక్తులకు స్వామి వారి అన్నప్రసాద వితరణ చేశారు. భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీతో పాటు చట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంతేటి వెంకటరాజు, కార్యదర్శి కుక్కల బాల వెంకటరత్నం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో హోరెత్తిన వైఎస్సార్ సీపీ ప్రచారం


చిలుకూరులో ఇంటింటా ప్రచారం చేస్తున్న సర్పంచ్ సోమరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు


కోలమూరులో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఉండి: ఉండిలో ఈసారి పక్కాగా వైఎస్సార్ సీపీ జెండా ఎగరేయడం ఖాయమని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, చిలుకూరు గ్రామ సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు అన్నారు. గురువారం మండలంలోని ఉండి, చెరుకువాడ, మహదేవపట్నం, వాంద్రం, కోలమూరు తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు,ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటసోమరాజు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా ఈ సారి విజయం నల్లేరుమీద నడకేనని అన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చేకూరి బోసురాజు,ఎంపీటీసీ కరణం త్రిమూర్తులు,ఉపసర్పంచ్ రుద్రరాజు పరమేశ్వర రాజు,మాజీ ఉపసర్పంచ్ కూనపరాజు రామకృష్ణంరాజు తదితర వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల శివారు ఉణుదుర్రులో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లు తమ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పీవీఎల్ నర్సింహరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కూనపరాజు వర్మ, పిన్నంరాజు నాగలక్ష్మీ, అల్లూరి మాధవి, గొర్రుముచ్చు సుందర్‌కుమార్, బండి మధు, పైలా సత్యనారాయణ, దాట్ల కామరాజు, అల్లూరి అంజిరాజు తదితరులు పాల్గొన్నారు.